# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం 08.11.2025







### స్కూల్స్, బస్టాండ్స్ నుంచి వీధి కుక్కలను

## పూర్తిగా తొలగించండి

### సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**ఢిల్లీ:** వీధి కుక్కల సమస్యపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యాసంస్థలు, బస్సు, రైల్వే స్టేషన్లు, క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాలు సహా పబ్లిక్ ప్రదేశాల నుంచి వీధి కుక్కలను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. వాటిని షెల్టర్లకు తరలించాలని సూచించింది.న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా, ఎన్.వి. అంజరియాలతో కూడిన ధర్మాసనం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు వాటిని పట్టుకున్న తర్వాత తిరిగి అదే ప్రదేశాల్లో వదలకూడదని స్పష్టం చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, క్రీడా ప్రాంగణాలను గుర్తించాలని ధర్మాసనం సూచించింది. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు సహా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాల్లోకి వీధి కుక్కలు ప్రవేశించకుండా నిరోధించేందుకు చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అంతేకాదు, క్రమం తప్పకుండా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని స్పష్టం చేసింది.






## రేవంత్‌కి ఓటమి భయం

### అందుకే ప్రజలను భయపెడుతున్నాడు : హరీష్ రావు



**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యకపోతే పథకాలు ఆపేస్తామని అనడానికి రేవంత్ రెడ్డి అయ్య జాగీరా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇంట్లో నుంచి డబ్బులు ఇస్తున్నాడా లేదా ఆయన నాయన డబ్బులు ఇస్తున్నాడా అని మండిపడ్డారు. ప్రజల సొమ్ము ప్రజలకు ఇస్తున్నారని చెప్పారు. అది ప్రభుత్వం బాధ్యత అని, రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టింది.. అందుకే ప్రజలను భయపెడుతున్నాడని చెప్పారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెండేండ్ల కాంగ్రెస్ అరాచకపు పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మరో మూడేండ్లు రాష్ట్ర ప్రజలు నరక యాతన అనుభవించాలన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో వికాసం, రేవంత్ రెడ్డి రెండేండ్ల పాలనలో అంతా విధ్వంసమని విమర్శించారు.

## ఓట్ల చోరీతోనే మోదీ ప్రధాని అయ్యారు

### బీజేపీ, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి

### లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు

**బీజేపీ, ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. ఓట్ల చోరీపై ఇప్పటివరకు బీజేపీ, ఈసీ స్పందించలేదని తెలిపారు. ఓట్ల చోరీతోనే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని ఆరోపించారు. ఓట్ల చోరీపై తమ దగ్గర చాలా సమాచారం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. హరియాణాలో హెూల్‌సేల్‌గా ఓట్ల చోరీ జరిగిందని పేర్కొన్నారు. బిహార్‌లో కూడా ఇదే ఘటన పునరావృతం కాబోతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.**




➤ వివరాలు..03లో..


### 55 మంది

## సైబర్ నేరగాళ్లు అరెస్ట్

### రూ.107 కోట్లు రికవరీ

**హైదరాబాద్:** సైబర్ నేరగాళ్ల వలలో అనేక మంది చిక్కుతున్నారు. మాయ మాటలతో అమాయకులను ఈజీగా మోసం చేసి వారి వద్ద నుంచి పెద్ద మొత్తం లో సైబర్ నేరగాళ్లు డబ్బులు కాజేస్తున్నారు. రోజుకో రకంగా కొత్త ఎత్తుగడ లతో ప్రజలను మోసం చేస్తూ నగదును దోచుకుంటున్నారు. సోషల్ మీడియా లో పెట్టుబడుల పేరుతో, ఫోన్ కాల్స్, ఫేక్ యాప్‌లు, మెసేజ్ లింక్‌ల ద్వారా ప్రజల బ్యాంక్ వివరాలను సేకరించి డబ్బులు దోచుకుంటున్నారు. రోజు రోజు కు సైబర్ నేరాలు ఎక్కువవడంతో పోలీసులు వాటిపై ఫోకస్ పెట్టారు. అక్టోబ ర్‌లో సైబర్ నేరాలకు సంబంధించి భారీగా కేసులు నమోదు అయ్యాయి. వీటిని ఛాలెంజ్‌గా తీసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు.. వివిధ రాష్ట్రాల్లో గాలించి మరీ సైబర్ కేటుగాళ్లను అరెస్ట్ చేశారు. సైబర్ నేరాలకు పాల్పడుతున్న 55 మందిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 107 కోట్లను రికవరీ చేశారు. అక్టోబర్ నెలలో సైబర్ నేరాలకు సంబంధించి 196 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా 55 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి నగదు కోల్పో యిన బాధితులకు వారి సొమ్మును తిరిగి అప్పజెప్పారు. దాదాపు 66 లక్షల రూపాయలను బాధి,తులకు అందజేశారు.అరెస్ట్ అయిన 55 నిందితులపై దేశవ్యాప్తంగా 136 కేసులు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు 8 రాష్ట్రాలకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు.

### నిరంతర అభ్యాసమే

## విజయానికి మార్గం

### గవర్నర్, ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ



## వందేమాతరం అంటే ఓ మంత్రం

### 1937లో వందేమాతరం గేయంలో కొన్ని చరణాలను తొలగించారు : ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:** వందేమాతం జాతీయ గీతానికి 150 ఏళ్లు నిండాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ ఉత్సవంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. వందే మాతరం గీతంలోని కొన్ని ముఖ్యమైన చరణాలను 1937లో తొలగించినట్లు ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ మోదీ ఆ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. విభజనకు చెందిన కొన్ని చరణాలను ఆ గేయం నుంచి తొలగించారని, ఇప్పటికీ లాంటి విభజన మైండ్‌సెట్ దేశానికి సవాల్‌గా మారిందని ప్రధాని మోదీ అన్నారు. ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో వందే మాతరం 150 ఏళ్లకు చెందిన సంస్మరణ స్టాంపు, నాణాన్ని ప్రధాని రిలీజ్ చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ఈ దేశ స్వరంగా మారిందన్నారు. ప్రతి భారతీయుడి తమ మనోభావాలను ఆ గేయం ద్వార వ్యక్తపరిచారన్నారు. కానీ 1937లో దురదృష్టవశాత్తు, వందేమాతరం గేయంలోని కొన్ని చరణాలను తొలగించారని, వందేమాతర గీత విభజన దేశ విభజనకు బీజం వేసిందన్నారు. జాతి నిర్మాణం కోసం రూపొందించిన ఈ మహామంత్రం పట్ల ఎందుకు అన్యాయం జరిగిందో ఈ తరం యువత తెలుసుకోవాలన్నారు. ఇలాంటి విచ్ఛిన్నకర మైండ్‌సెట్ దేశానికి ఇప్పటికీ సవాలే అన్నారు. ఉగ్రవాదం పేరుతో శత్రువులు మన భద్రత, గౌరవంపై దాడి చేస్తే, అప్పుడు భారత్ ఎలా దుర్గ అవతారాన్ని ఎత్తిందో ప్రపంచ వీక్షించినట్లు పేర్కొన్నారు. వందేమాతర గీతం




కొత్త స్ఫూర్తిని ఇస్తుందని, ఈ దేశాన్ని కొత్త శక్తితో నింపుతోందన్నారు.వందేమాతరం అంటే ఓ పదం, ఓ మంత్రం, ఓ శక్తి, ఓ కళ, ఓ పట్టుదల అని ఆయన అన్నారు. భారతమాత పట్ల ఇది భక్తికి నిదర్శనమన్నారు. మన చరిత్రను చాటుతూ.. మనకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. అనుకున్నది సాధించలేనిది ఏమీ లేదని, భారతీయులు దేన్నైనా సాధించగలరని, జ్ఞానం..విజ్ఞానం.. సాంకేతిక నిండిన దేశాన్ని నిర్మించాలన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**వాస్తవం: సిరిసిల్ల**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎంపికకు పోటీలు నిర్వహించగా, సిరిసిల్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకి చెందిన 10 వ తరగతి విద్యార్థిని సుధగొని లహరి ఎంపికైంది. ఈ పోటీలు ఖమ్మం జిల్లా పినపాక మండలం ఎద్దుల్ల బయ్యారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 8 నుండి 10 వరకు మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థిని లహరి శుక్రవారం రాష్ట్ర స్థాయి పోటీల కోసం బయలుదేరి వెళ్లింది. ప్రధానోపాధ్యాయులు శారద, తరగతి ఉపాధ్యాయులు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు తడుకల సురేష్, ఉపాధ్యాయులు లహరికి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

## సామూహిక వందేమాతరం గేయాలపన

**హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బిగితే**



**వాస్తవం: సిరిసిల్ల**

దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలోని శుక్రవారం పరేడ్ గ్రౌండ్‌లో వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. వందేమాతరం గేయాలపన కార్యక్రమాకి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, సిఐలు రవి, నాగేశ్వర రావు , మధుకర్, ఆర్ఐలు రమేష్, యాదగిరి, ఎస్ఐలు కిరణ్ కుమార్, క్రాంతి కుమార్, రాజు,సాయి కిరణ్ ,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, పోలీస్ సిబ్బంది హాజరై గీతలాపన చేశారు.

## వందేమాతరం గీతాలాపన



**వాస్తవం : వేములవాడ**

వందేమాతరం గీతం దేశభక్తికి శాశ్వత ప్రతీక అని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ అన్నారు. వందేమాతరం గీతం రచించబడి 150 ఏళ్ళు పూర్తయిన ఈ సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లలో శుక్రవారం విద్యార్థుల తో సామూహిక గీతాలాపన నిర్వహించి అనంతరం విద్యార్థులకు పళ్ళు పంపిణీ చేయటం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్సాహభరితంగా ఈ వేడుకలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజం,కానిస్టేబుల్లు వెంకటేష్, శ్రీనివాస్, సతీష్, ఆరిఫ్,రమేష్,లహరి ప్రియ,వినయ్‌లు పాల్గొన్నారు.

# దళితులు ఏ మతంలో ఉన్నా దళితులే

**ఏఐసిఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

పెద్దపల్లి మండలంలోని హను మంతుని పేటకు చెందిన పల్లె శాంతిరాజ్‌ను ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు,అధ్యక్షుడు గద్దపాటి విజయ రాజు పెద్దపల్లి జిల్లా కేంద్రం క్రిస్టియన్ కాలనీలోని చర్చిలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఏఐసిఎఫ్ కోఆర్డినేటర్‌గా నియమించారు. ఈ సందర్భంగా పల్లె శాంతిరాజు మాట్లాడుతూ..దళిత క్రైస్తవ నేపథ్యమున్న ఉద్యోగులను కొందరు టార్గెట్ చేస్తూ..ఉద్యోగాలను మేము తొలగిస్తామంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు చేస్తుండడం విచారకరమన్నారు. దళితులు ఏ మతంలో ఉన్న అది క్రైస్తవ్యమైన హిందూయిజమైనా ముస్లిం,బౌద్ధ,జైన మతాలైనా.. దళితులు దళితులుగానే ఉంటారని పేర్కొన్నారు. ఇతర మతంలోకి వెళ్ళినంత మాత్రాన దళితులు అగ్రవర్ణాలుగా చూడడం లేదని సత్యాన్ని గుర్తించాలని తెలిపారు. రిజర్వేషన్ల విషయంలో మతానికి



కులానికి లంక పెట్టి చూడడం క్రైస్తవులను ఆర్థికంగా ఎదగకుండా చేయడంలో కుయుక్తి కోణం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మేధావులు,క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి

**వైద్యులు చెరుకు దీపాంజలి**

**వాస్తవం : జగదేవ్ పూర్**

భారతదేశ జాతీయ గీతం 'వందే మాతరం' 150 సంవత్సరాల స్మరణోత్సవాన్ని గుర్తుచేస్తూ,జగదేవ్ పూర్ మండలంలోని ఇటిక్యాల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య,, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అడెపల్లి కవిత , వైద్యులు చెరుకు దీపాంజలితో పాటు విద్యార్థులు సిబ్బంది పాల్గొని వందేమాతర గీతం ఆలపించారు. యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశ రక్షణ కోసం ముందుకు సాగాలని



వైద్యులు దీపాంజలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అడెపల్లి కవిత, పిఈటి వనజ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి ఆయా, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతరం గేయాలపన

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గేయాలపన కార్యక్రమానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదన పు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, సి



బ్బంది, విద్యార్థులు హాజరై, గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి అధికారులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో వందేమాతరం గేయాలాపన

**వాస్తవం :డిండి:**

గుండ్లపల్లి మండలం పరిధిలోని చెరుకుపల్లి జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం భారత జాతీయ గీతం 'వందేమాతరం' 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా ఈ సామూహిక గేయాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి దేశం కోసం పాటుపడే స్ఫూర్తిని అలవరచుకోవాలని, మహాకవి సందేశాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వందేమాతరం గీతాలాపన

పాల్గొన్న సిద్దిపేట సిపి విజయ్ కుమార్



వాస్తవం: సిద్దిపేట ప్రతినిధి

శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 150 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ అకాడమీ శిక్షణ పొందు తున్న విద్యార్థులను సిపి కి పరిచయం చేస్తున్న జిల్లా యువజన క్రీడ అధికారి జంగాపల్లి వెంకట నరసయ్య గారి వెంట ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్ర బోస్ కార్యాలయ సిబ్బంది శిక్షణ పొందుతున్న స్పోర్ట్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం

గవర్నర్, ఛాన్స్‌లర్ జిష్ణు దేవ్ వర్మ



వాస్తవం:కరీంనగర్:

నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్య మవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవా నికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజర య్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుం చి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థుల కు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు. ఈ సందర్భం గా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడు తూ.. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచన లు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకె ళ్తాయని తెలిపారు. అవకాశం, సమానత్వం సృజనా త్మకత తో ఎదగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో , విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు. ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచ విజ్ఞా నాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అం దిపుచుకోవాలి అని వివరించారు. తెలంగాణ మట్టి పరిమ ళాన్ని మరువవద్దని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హైద రాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి. రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

# గుడుల కూల్చివేతకు ఎమ్మెల్యేదే బాధ్యత

**మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ని సస్పెండ్ చేయాలి**
**హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో**
**రామగుండం మున్సిపల్ కార్యాలయం ముట్టడి**
**తక్షణమే గుడులు పునర్నిర్మాణం చేయాలని డిమాండ్**





వాస్తవం:గోదావరిఖని

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోదావరిఖని నగరంలో దారి మైసమ్మ గుడులను కూల్చిన విధ్వంసాన్ని నిరసిస్తూ అన్ని రాజకీయ పార్టీలు,కార్మిక సంఘాలు,కుల సంఘాలు, హిందూ పరివార క్షేత్రాల ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ గుడి ప్రాంగణం ముందు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సమిష్టిగా మైసమ్మ గుడుల కూల్చివేతపై నిరసనగా భవిష్యత్తు కార్యచరణ ప్రకటించారు.ఈ సందర్భంగా శనివారం రోజున కూల్చిన మైసమ్మ గుడుల దగ్గర బస్తీ వాసులతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా ఆదివారం ఎక్కడైతే గుడులు కూల్చారో అక్కడ ప్రక్షాళన కోసం పూజలు నిర్వహించి,శుద్ధి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. అదేవిధంగా హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్,కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని సంఘాల సమన్వయం తో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్ట డించారు.ఈ సందర్భంగా మైసమ్మ గుడిలను కూల్చిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీని వెంటనే సస్పెండ్ చేయాలని,పూర్తిగా ఎమ్మెల్యే కనుసనల్లో జరిగిన ఈ విధ్వంసకాండకు రామగుండం ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని, అలాగే గుడులను కూల్చిన వారి పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా,జిల్లా కలెక్టర్ స్పందించకపోవడంతో ఆగ్రహించిన హిందూ నాయకులు రాజీవ్ రహదారిపై కూర్చొని రాస్తారోకో నిర్వహించి నిరసనను వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్,ఏసీపీ మడత రమేష్ చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్‌తో హిందూ ఐక్యవేదిక నాయకులతో మాట్లాడించడం, జిల్లా కలెక్టర్ స్వయంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో నిరసనను విరమించారు. హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్ కొండపర్తి సంజీవ్ కుమార్ లు మాట్లాడుతూ ఒకవైపు దారి మైసమ్మ గుడులను కూల్చడమే కాకుండా అక్కడ మలమూత్ర విసర్జనలు చేస్తారని అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ చెప్పడం హిందూ సమాజాన్ని అవమానించడమేనని చట్ట విరుద్ధంగా వ్యవహరించిన అడిషనల్ కలెక్టర్ పై హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు.హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాల్లో వివిధ హిందూ సంఘాలు మరియు నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, కౌశిక హరి, రామ్మూర్తి గౌడ్, రసమల జనార్ధన్, ఇసంపల్లి వెంకన్న, కందుల సంధ్యారాణి, సులువ లక్ష్మీ నరసయ్య,అచ్చ వేణు, సురేష్ భవాని, దామోదర్ రెడ్డి, బిక్కి కిషన్, యాదగిరి సత్తయ్య, అంబటి నరేష్ యాదవ్, అయోధ్య రవీందర్, అడిగొప్పుల రాజు, పైతరి రాజు, సంతోష్ రెడ్డి, రావుల మధు, వడ్లకొండ రవీందర్, మంథని శ్రావణ్, వడ్లూరు దేవయ్య, కొండపర్తి నరహరి, ఐలన్న, లింగయ్య యాదవ్, ఎంచర్ల మహేష్, పున్నం శశికుమార్, పిడుగు కృష్ణ, ప్రవీణ్ కుమార్, సింహాచలం రత్నాకర్, అయితే పవన్, మిట్టపల్లి సతీష్,బొబ్బిలి సతీష్ పాల్గొన్నారు.

# ఓట్ల చోరీతోనే మోదీ ప్రధాని అయ్యారు

**బీజేపీ, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి**
**లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు**

ఢిల్లీ: బీజేపీ, ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. ఓట్ల చోరీపై ఇప్పటివరకు బీజేపీ, ఈసీ స్పందించలేదని తెలిపారు. ఓట్ల చోరీతోనే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని ఆరోపించారు. ఓట్ల చోరీపై తమ దగ్గర చాలా సమాచారం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. హరియాణాలో హెూల్‌సేల్‌గా ఓట్ల చోరీ జరిగిందని పేర్కొన్నారు. బిహార్‌లో కూడా ఇదే ఘటన పునరావృతం కాబోతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, గుజరాత్‌లోనూ ఇదే జరిగిందని వివరించారు. ఓట్ల చోరీపై బీజేపీ ఆత్మరక్షణలో పడిందే తప్ప వ్యతిరేకించట్లేదని చెప్పారు. బీజేపీ, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ మండిపడ్డారు. అయితే.. బీజేపీ, ఈసీపై గతంలో కూడా రాహుల్ గాంధీ విమర్శలు చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది హరియాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని వాటిద్వారా అక్కడి ఎన్నికను చోరీచేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఇది ఆపరేషన్ సర్కార్ చోరీ అని విమ ర్శించారు. ఒక బ్రెజిల్ మోడల్ ఫొటోతో 22 నకిలీ ఓట్లు సృష్టించినా ఈసీఐ ఎందుకు కనిపెట్టలేకపోయిందని ప్రశ్నించారు. ఒకే ఇంట్లో 501 మంది ఓటర్లు ఉన్నట్లు



చూపినా గుర్తించలేకపోయా రన్నారు. బిహార్ లోనూ ఇలా ఓట్ల చోరీ జరిగే ప్రమా దం లేకపోలేదని రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తిప్పికొట్టింది. హరియాణాలో ఎన్నికలకు ముం దు ఓటరు జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేయకుం డా, ఇప్పుడు అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని మండిపడింది. అవన్నీ అవాస్తవాలని తిప్పికొట్టింది. రా హుల్ ఆరోపణలను ఈసీ కూడా ఖండించింది. జాబి తాలపై ఎలాంటి అభ్యంతరాలు రాలేదని ఈసీ స్పష్టం చేసింది.

# కలెక్టర్ సత్య శారదతో వందేమాతరం గానం

**గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీలు వార్డెన్‌కు షోకాజ్ నోటీసు**

**వాస్తవం : వర్ధన్నపేట**

మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో వర్ధన్నపేట ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం సామూహిక గీతాలాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులు, విద్యార్థులతో కలిసి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "వందేమాతరం" గేయంలోని ప్రతి పదం దేశభక్తి స్ఫూర్తితో నిండిఉందని, భారతదేశ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతాన్ని ప్రతిరోజూ పాడడం ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ,ఐక్యతాభావాలు మరింత బలపడతాయని సూచించారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల తనిఖీ వార్డెన్ కు షోకాజ్ నోటీసుకలెక్టర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలని సందర్శించి విద్యార్థుల హాజరు,తరగతి గదులు,వంటశాల,స్టోర్‌రూమ్‌లను తనిఖీ చేశారు. స్టోర్‌రూమ్‌లో కాలం చెల్లిన రవ్వ నిల్వ ఉండడంపై వార్డెన్ పట్ల ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని డీటిడిఓకి ఆదేశించారు. ఆమె తాజా సరుకులను అందించాలని,హాస్టల్ శుభ్రతకు శ్రద్ధ వహించాలని సూచించారు. మెనూను అనుసరించి నాణ్యమైన భోజనం అందుతున్నదా అని విచారించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి నీరు లభ్యమయ్యేలా చూడాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిలు, మౌలిక సౌకర్యాలపై సమీక్ష జరిపి, సమస్యలు ఉంటే ఫిర్యాదు పెట్టెల్లో రాయమని సూచించారు. అనంతరం ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ శిబిరాలు నిరంతరం నిర్వహించడం ఆవశ్యకమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు రామ్‌దాస్,వార్డెన్ యాకుబ్, విద్యార్థులు పాల్గొన్నారు



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వరంగల్ కూడా చైర్మన్

**ఇనగాల వెంకట్రాంరెడ్డి**

**ఆత్మకూరు కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ శీలం నరేష్ యాదవ్**

**వాస్తవం : ఆత్మకూరు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎర్రగడ్డ డివిజన్ లోని యాదవ కమ్యూనిటీ హాలులో, యాదవ సోదరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ శీలం నరేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతోనే జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఆనంద్ నగర్, బంజారా నగర్, ప్రేమనగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్,నేతాజీ నగర్, రాజీవ్ నగర్ కాలనీలలో,వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి,శీలం నరేష్ యాదవ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి విస్తృతస్థాయి ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో గత పదేళ్లు పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ,స్థానిక ప్రజలకు నీళ్లు,డ్రైనేజ్,విద్యుత్ సమస్యలతో ప్రజలు నాన ఇబ్బందిలకు గురి అవుతున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు గణేష్, భూపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెడ్మ బొజ్జు, తుడిమేఘరెడ్డి, ఎమ్మెల్సీ దండే విటల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మహోజ్వల మంత్రం -వందేమాతర గేయం

**బిజెపి మండల అధ్యక్షులు నూప రమేష్**

**చర్ల : వాస్తవం**

చర్ల మండల భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో స్థానిక శ్రీ వాణి విద్యానికేతన్ స్కూల్ నందు వందేమాతర గేయాన్ని ఆలపించడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ మన భారత దేశ జాతీయ గీతం 1875 నవంబర్ 7న బకించంద్రచటర్జి రాశారు. నేటికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగాదేశవ్యాప్తంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు గీత ఆలాపన చేయాలని మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగాస్వతంత్ర ఉద్యమ సమయంలో భారతీయులను ఏకతాటిపైకి తేవటమే కాకుండా ఇప్పటికీ అదే స్ఫూర్తిని రగిలిస్తున్నది వందేమాతర గీతం. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు స్వతంత్ర ఉద్యమానికి ప్రేరణ గా నిలిచినది వందేమాతర గీతం అని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లాకౌన్సిల్ నెంబర్ బాబా ఫహీం. జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ. మండల కార్యదర్శి శ్రీనివాస చారి. మండల కార్యవర్గ సభ్యులు బందా మధు. చింతూరి. విశ్వనాధ్. సంద్రు గొండ వెంకటేశ్వర్లు మచ్చా వెంకటేశ్వర్లు. చింతూరి. మోహనరావు. తదితరులు పాల్గొన్నారు.



## వరి పంట పొలంలో ప్రమాదవశాత్తు కింద పడి రైతు మృతి



**వాస్తవం : గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన ధ్యానబోయిన ఇజ్జయ్య వయస్సు(65) రైతు వరి పంట చేను వద్ద ఆకస్మాత్తుగా కింద పడి హటన్మరణం చెందాడు. ఇజ్జయ్య ఎకరం పొలంలో సాగు చేసిన వరి పంట ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నేల వాలింది. పంట చేతి కి వస్తుందో లేదో అంటూ దిగులు చెందిన రైతు పంట చేనులో ఒక్కసారిగా కింద పడి అక్కడిక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వందేమాతరం ఆకారంలో విద్యార్థులు



**వాస్తవం : మద్నూర్**

కామరెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో వందేమాతరం గీతాలాపన చేశారు. వందేమాతరం గేయానికి 150 ఏండ్లు పూర్తయిన సందర్భంగా మద్నూర్‌లోని ప్రైవేట్‌పాఠశాలలో విద్యార్థులు వందేమాతరం ఆకారంలో ఆకట్టుకున్నారు. అనంతరం సామూహికంగా వందేమాతరం గేయం ఆలపించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గేయం ప్రజలను ఉత్తేజపరిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## మన భారత జాతీయ గేయం వందేమాతరం



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం లోని వందేమాతరం గీతాన్ని పాడి చాటి చెప్పారు. రచయిత శ్రీ బంకిమ్ చంద్ర చటర్జీ రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ రోజున ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సిఐ బి. శ్రీనివాస్ గౌడ్ ,ఎస్సై కే.రాహుల్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# ఎస్ హెచ్ జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు

**సిద్ధమవుతున్న 64 లక్షల చీరలు**
**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు(యూనిఫామ్స్) సిద్ధవుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల పంపిణీ చేసే ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ప్రక్రియ, ఇతర అంశాలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాగా, వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు చీరలు అందజేయడంతో ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్మికులు ఎంతో నైపుణ్యంతో చీరలు నేస్తారని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే తమ కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలను భాగస్వామ్యులను చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మహిళా రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వస్త్ర ఉత్పత్తి పరిశీలన సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెంకట్రావునగర్ లోని మరమగ్గాల యూనిట్,గీతా నగర్ లోని ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గో దాంను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి మరమ గ్గాల పై సిద్ధం అవుతున్న చీరలను ఇంచార్జి కలెక్టర్, ఆ యా జిల్లాల మహిళా సంఘాల బాధ్యులు నేరుగా పరి శీలించారు. దారం నుంచి చీరల తయారయ్యే విధానా న్ని చూసి, దాని వివరాలను కార్మికులు, యజమానుల ను మహిళలు అడిగి తెలుసుకున్నారు. తాము వివిధ రకాల చీరలు కొనుగోలు చేసి వినియోగిస్తామని, మొ దటి సారి వాటి తయారీ ప్రక్రియ, ఇతర





దశలు, ప్యా కింగ్, గోడౌన్ ను నేరుగా చూసే అవకాశం వచ్చిందని తెలిపారు. కార్మికుల నైపుణ్యం, తయారీ విధానంపై అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. ఎంతో నాణ్యతతో ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, డీఆర్ డీఓ శేషాద్రి, అదనపు డీఆర్ డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# యమలోకానికి దారి ?

**పట్టించుకోని ఆర్ఎంబి అధికారులు**
**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

సిరిసిల్ల నుండి కామారెడ్డి పోయే హైవే మీద ప్యాచ్ వర్క్ లు మొత్తం పెండింగ్ లో ఉన్నాయి. పట్టించుకోని ఆర్ఎంబి.అధికారులు ఇబ్బంది పడుతున్న వాహనదారులు. గత ఆరు నెలల నుండి వివిధ పత్రికల్లో వార్తలు రాసిన గాని స్పందన లేని అధికారులు.యాక్సిడెంట్ అయితే కారణం రోడ్డు రవాణాఅధికారులే బాధ్యత వహించవలసి ఉంటుంది. ఎన్నిసార్లు చెప్పినా చెవిన పెట్టడం లేదు. యాక్సిడెంట్లు జరుగుతే ప్రాణానికి ఎవరు బాధ్యత వహిస్తారు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నట్టు ఏదేమైనాప్పటికీ వెంటనే ప్యాచ్ వర్క్ లు వర్క్ వెంటనే రిపేరు చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు. ఎంత చెప్పినా వినకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు.అధికారులు ప్రజాప్రతినిధులు అదే రోడ్డు నుండి ప్రయాణిస్తున్నారు వారి కంటిన పడడం లేదా? ఏదేమైనాప్పటికీ సిరిసిల్ల నుండి కామారెడ్డి పోయే రోడ్డు మాచ రెడ్డి వరకు వెంటనే ప్యాచ్ వర్క్లు చేయాలని లేకుంటే మృత్యు కౌన అంచుల ఎప్పుడు ఏం జరుగుతుందో ఎప్పుడు ఏ వార్త ఇనవాల్సి వస్తది వాహనదారులు వాపోతున్నారు.



## సామూహిక వందేమాతరం గేయాలపన



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతర గేయాలపన కార్యక్రమం నిర్వహించారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా వందేమాతరం గేయాన్ని సమూహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరై గీతాలపనం చేశారు.

**యావత్ భారతాన్ని ఏకం చేసిన "వందేమాతరం**

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



**వాస్తవం : మంచిర్యాల**

యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం "వందేమాతరం" అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలో భారతీయులందరినీ ఏకం చేసిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎ.ఓ. పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మండల కార్యాలయంలో**

## ఘనంగా వందేమాతరం గీతం ఆలాపన



**వాస్తవం : జైపూర్**

బంకిం చంద్ర చటర్జీ వందేమాతరం గీతంను రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ల ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయం,జైపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం జైపూర్ నందు వందేమాతర గీతాన్ని సామూహికంగా ఆలపించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ. జి. సత్యనారాయణ,మండల పంచాయతీ అధికారి శ్రీ. శ్రీపతి బాపు రావు,ఏపీ ఓ బాలయ్య,ఈసీ,టి ఏ,లు మండల కార్యాలయం సిబ్బంది,ఏ ఓ భాగ్యలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్, మధులత, ఈ జి స్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# శ్రీ చైతన్య పాఠశాలలో రక్త దాన శిబిరం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

కొంపల్లి-5 వ బ్రాంచ్‌లోశ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 వ బ్రాంచ్‌లో కొంపల్లి జోన్ ఏజీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనని బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేశారు.చైర్ పర్సన్ శ్రీమతి ఝాన్సీ లక్ష్మీ బాయి  జన్మదినాన్ని పురస్కరించుకొని, మన సమాజంలో సేవా భావం పెంపొందించడంతో పాటు ప్రాణ దానంతో సమానమైన రక్తదానం ప్రాముఖ్యతను తెలియజేయడం ఒక లక్ష్యంగా శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 వ శాఖలో జనని రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు .శ్రీమతి ఝాన్సీ లక్ష్మీబాయి గారు విద్యారంగంలోనే కాకుండా సామాజిక సేవలో కూడా అపారమైన సేవలు అందించారు ఈ రక్తదాన శిబిరం కూడా శ్రీ చైతన్య పాఠశాల యొక్క సామాజిక బాధ్యత అంకురార్పణగా నిలిచేటట్టు చేసింది. శ్రీ చైతన్య పాఠశాలలు ఎప్పుడూ విద్యతో పాటు మానవతా విలువలను,నైతిక విలువలను కూడా పెంపొందించడం తన కర్తవ్యం గా భావిస్తున్నది అని జోన్ ఎజిఎం కె.శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 64 మంది రక్తదానం చేసారు.ఈ అద్భుతమైన కార్యక్రమానికి కొంపల్లి జోన్ ఏజీఎం కె.శ్రీనివాసరావు మరియు జివి రమణ రావు, హై స్కూల్ కోఆర్డినేటర్స్ చుండూరి రవి, సోమేశ్, మరియు సీబీఎస్సీ కోఆర్డినేటర్ రవి, ప్రైమరీ కోఆర్డినేటర్స్ అన్నపూర్ణ మరియు లావణ్య, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్స్, కొంపల్లి జోన్ శ్రీ చైతన్య పాఠశాలల కె 1ప్రిన్సిపల్స్ రాజేష్ రెడ్డి శంకర్రావు,కె2 ప్రిన్సిపల్స్ హేమలత ధనలక్ష్మి,కె4 ప్రిన్సిపల్స్ లావణ్య రామకృష్ణ,కె5 ప్రిన్సిపల్స్ నాగమణి చందు, మేడ్చల్ -1 ప్రిన్సిపల్ రమాదేవి,మేడ్చల్ -2 ప్రిన్సిపల్ సురేష్,తూప్రాన్ -1 ప్రిన్సిపల్ రామక్రిష్ణ,తూప్రాన్-2 ప్రిన్సిపల్ మల్లికార్జున,హెచ్ఎంటి ప్రిన్సిపల్ భాగ్యరాజ్,సుచిత్ర ప్రిన్సిపల్ భావన,డీన్లు,ఓరియం టేషన్ ఇన్చార్జిలు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్లు,ఇన్చార్జీలు,సిబ్బంది పాల్గొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

# వందేమాతరం గేయం 150 సంవత్సరాల సంబరాలు




వాస్తవం  : జైపూర్

ముద్దిగుంట గ్రామంలో వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న  సందర్భంగా జైపూర్ మండలం కేంద్రంలో ముద్దిగుంట గ్రామంలో జడ్పీఎస్ఎస్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాలాపన చేయడం జరిగింది.బీజేపీ జైపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి రామగిరి రాము మాట్లాడుతూ సమాజంలో  దేశానికి స్వాతంత్రం రావడం ఓకే ఎత్తు  అయితే ఈ దేశాన్ని ఆర్థికంగా పారిశ్రామికంగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడం మరొక ఎత్తు మన చుట్టూ ఉన్న సమాజంలో మన జీవితం ఏ విధంగా ఉంది మన ఆలోచనలు ఏ విధంగా ఉన్నాయి మన అడుగులు ఎటువైపు పడుతున్నాయి అనేది ప్రధానంగా మనందరం ఆలోచించాల్సిన అవసరం ఉన్నది మన ఆలోచనల వలన ఈ దేశానికి ఈ సమాజానికి వెలుగు నింపే విధంగా ఉండాలి తప్ప చీకటి నింపే విధంగా ఉండకూడదు ఒక మంచి విద్యార్థి తయారవడం వల్ల ఈ దేశానికి ఎంత మంచి జరుగుతుందో ఒక చెడు విద్యార్థి తయారవడం వల్ల ఈ దేశానికి అంతే చెడు జరుగుతుంది అనే విషయం మనందరం ఆలోచించాల్సిన అవసరం ఉంది.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నరు.

## ఉచిత న్యాయ సహాయం కోసం

# న్యాయ సేవాధికర సంస్థనువినియోగించుకోవాలి






వాస్తవం : సిరిసిల్ల

ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయ సేవాధికార సంస్థనువినియోగించుకోవాలని,సమస్యలను శాంతియుతంగా త్వరితంగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్  అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం న్యాయ సేవల దినోత్సవంను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ మాట్లాడుతూ....న్యాయ సేవాదికరిగా1987 అమల్లోకి వచ్చిన రోజు సందర్భంగా పేద,వెనుకబడిన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంలో న్యాయ సేవా సంస్థల పాత్రను వివరించారు.ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా కోర్టు సముదాయంలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని లేదా,హెల్ప్‌లైన్ నంబర్ 15100 ను సంప్రదించవచ్చని తెలిపారు. పట్టణంలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రయోజనాల కోసం శ్రీ.చెక్కిళ్ళ మహేష్ గౌడ్,న్యాయవాది,హైదరాబాద్‌కి చెందిన వక్తలు ఎం వెంకట్ రెడ్డి,బి నాగార్జున్,డాక్టర్ ఎంజివి సీతాపతి,శ్రీ.కె నాగరాజు,ఎస్ గమనంల సమన్వయంతో ఒక రోజు సెమినార్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని,క్లాస్ రూమ్ డైనమిక్స్,విద్యార్థులు,ఉపాధ్యాయుల సాధికారత కోసం అధ్యయన నైపుణ్యాల సెషన్ గురించి వివరించారు. విద్యార్థులు కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు ప్రార్థనగా వందేమాతరం పాటను పాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ డి చంద్రయ్య, ఆర్డీఓ  సిహెచ్.వెంకటేశ్వర్లు, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులుజె .శ్రీనివాసరావు, ఎంఈఓ డి రఘుపతి, జి పి కళ్యాణ్ చక్రవర్తి, పి పి పి శ్రీనివాస్, ప్రైవేట్ స్కూల్స్ టౌన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యులు సిహెచ్ భాస్కర్, ఆడెపు వేణు, తదితర ప్రముఖులు హాజరై విద్యార్థులను తమ సలహాలతో ప్రోత్సహించారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత




వాస్తవం : ఇల్లంతకుంట

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను రిమాండ్ చేసినట్టు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ శివారులోని ముస్కువానిపల్లి వాగు నుండి గురువారం  రోజున రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్  యజమానులైన కొందిపప్పుల రాజు  కొందికప్పుల ప్రవీణ్ అను వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్సైతెలిపారు.

## సీఎంఆర్ డెలివరీ,బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



వాస్తవం : సిరిసిల్ల

రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిలర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ ఆదేశించారు.సీఎంఆర్ సరఫరా,ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు,బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లాలోని అన్ని రా రైస్ మిల్లులవారిగా కేటాయించినధాన్యం, ఎఫ్సీఐకి ఇచ్చిన బియ్యం వివరాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీటీలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ నివారణపై అవగాహన



వాస్తవం : వేములవాడ

పోలీస్ వేములవాడ పట్టణ సి ఐ జి వీర ప్రసాద్ ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం  అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో శుక్రవారం యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిఐ జి వీర ప్రసాద్ విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు,విద్యార్థి జీవితంపై దాని ప్రభావం,సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధానం గురించి వివరించారు. ర్యాగింగ్ నేరపూరిత చర్య అని, దానిలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని  స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ సభ్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ పీతామహులు సివి రామన్ జయంతి



వాస్తవం : వేములవాడ

భారత ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకట రామన్ 137 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...చంద్రశేఖర వెంకట రామన్ భారత దేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త అని, రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టాడని, 1930 డిసెంబర్ లో రామన్ కు నోబెల్ బహుమతి వచ్చిందని, 1954లో భారత ప్రభుత్వం అతనిని భారతరత్న పురస్కారంతో సత్కరించిందని,అతని పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని, 1928 లో ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని భారతదేశంలో ఫిబ్రవరి 28వ తారీఖున జాతీయ విజ్ఞాన దినోత్సవం గా జరుపుకుంటున్నామని, నేటి యువ శాస్త్రవేత్తలకు రామన్ ఆదర్శంగా నిలిచిన మహనీయుడు,చిరస్మరణీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్సేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభ పోటీలల్లో పాల్గొన్న విద్యార్థులు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టి సాట్ తెలంగాణ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన,ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు.ప్రధానోపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన, ఆసక్తిని కలిగించడానికి , ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించామని, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు.వ్యాసరచనలో లతిక శ్రీ ఉన్నత పాఠశాల లింగంపేట(ప్రథమ), భవిష్య ఉన్నత పాఠశాల (ద్వితీయ) శ్రీవిన్ ఉన్నత పాఠశాల జోగాపూర్( తృతియ),ఉపన్యాస పోటీలో రిషిక ఉన్నత పాఠశాల మాల్యాల(ప్రథమ), అశ్విత ఉన్నత పాఠశాల నర్సింగాపూర్(ద్వితీయ), హర్షిని ఉన్నత పాఠశాల చందుర్తి(తృతీయ),క్విజ్ పోటీలో కీర్తన ఉన్నత పాఠశాల మల్యాల(ప్రథమ), శ్రీ చరిత ఉన్నత పాఠశాల మూడపల్లి ( ద్వితీయ) , మహి దీక్షిత ఉన్నత పాఠశాల మల్యాల (తృతీయ) బహుమతులు గెలుపొందారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు , ప్రతిభ పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు మేడికాల అంజయ్య, అంబటి శంకర్, అగ్రవ చారి,అమర్ నాద్, కార్తీక్ , సుధారాణి, ప్రకాశ్ వ్యవహరించారు.

## పోలీస్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన




వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో కోనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకుపలు అంశాలపై అవగాహన కల్పించారు.ప్రస్తుతం రైతుల ఖాతాల్లో వడ్లు,పత్తి,తదితర పంటలు అమ్మిన డబ్బులు పడుతుంటాయని, కాబట్టి సైబర్ నేరగాళ్ల నుండి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాట్స్ ఆప్స్ గ్రూప్ ల్లో వచ్చే ఎపికె ఫైల్ లను డౌన్లోడ్ చేసుకోవద్దని,ఓటిపి లను ఎవరితోనూ పంచుకోవద్దని, అనవసర లింక్ లను ఓపెన్ చేయరాదని సూచించారు. అలాగే డయల్ 100 సేవలు, రోడు ప్రమాదల నుండి రక్షణ వంటి వాటిపైన అవగాహన కల్పించారు. ఏవైనా శాంతి బద్రతల సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తన వద్దకు వచ్చి దరఖాస్తు ఇవ్వాలని,ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని సూచించారు.




# వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని సిహెచ్ సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ఇల్లంద ఎఎంసి సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్**

వాస్తవం వర్ధన్నపేట

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని సి హెచ్ సి ని జిల్లా కలెక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు పరిశీలించారు. సమయ పాలన పాటించని పలువురు డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి వైద్యులకు తగు సూచనలు చేశారు. సుమారు గంటకు పైగా ఆసుపత్రిని సందర్శించి రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా సూపరింటెండెంట్‌కు పలు సూచనలు చేశారు. రోగులకు సంబంధించి అవసరాల నిమిత్తం ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివ రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహా స్వామి, డిసిహెచ్ డాక్టర్ రాం మూర్తి, తహసీల్దార్ విజయ్ సాగర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఇల్లంద ఎఎంసి సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను సందర్శించి, ప్యాడీ డ్రైయర్ ద్వారా ధాన్యం ఆరబెట్టే ప్రక్రియను పరిశీలించారు సందర్భంగా కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులతో, రైతులతో మాట్లాడి ప్యాడీ డ్రైయర్ పనితీరు, ధాన్యం తేమ శాతం తగ్గించడం ద్వారా నాణ్యతను ఎలా మెరుగుపరుస్తారనే అంశాలను తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ, ప్యాడీ డ్రైయర్ వినియోగం ద్వారా ధాన్యం ఎండక సమస్యలు తగ్గి,నాణ్యమైన ధాన్యం మార్కెట్‌కు చేరి రైతులకు మంచి ధర లభిస్తుందని పేర్కొన్నారు.రైతుల ఆదాయం పెరగడం, సమయానుసారం ధాన్యం ఆరబెట్టడం, నష్టాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ఆధునిక సాంకేతిక పద్ధతులను మరింత ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల ధాన్యం తక్షణమే కొలిచేలా, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ సదుపాయం,బరువులు కొలిచే యంత్రాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని చెప్పారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చే సమయంలో తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలన్నారు.ధాన్యం యార్డు లో నిల్వ ఉండకుండా ఎప్పటికపుడు తరలించాలని అన్నారు.వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్ధన్నపేట మండల కేంద్రంలో దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని పూర్తిగా పారదర్శకంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ





చైర్మన్ (పేరు),వ్యవసాయ అధికారులు,మార్కెట్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు సందర్భంగా కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులతో, రైతులతో మాట్లాడి యంత్రం పని తీరు, ధాన్యం నాణ్యత మెరుగుదలపై వివరాలు తెలుసుకున్నారు. ప్యాడీ క్లీనర్ ఉపయోగించడం ద్వారా ధాన్య నష్టం తగ్గి, రైతులకు న్యాయమైన ధర లభిస్తుందని కలెక్టర్పేర్కొన్నారు.రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రోత్సహించాలని, మార్కెట్ యార్డ్‌లలో పారదర్శకతతో లావాదేవీలు జరగాలని కలెక్టర్ సూచించారు కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, డి సి ఎస్ ఓ కిష్టయ్య, తహసీల్దార్ విజయ్ సాగర్ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలి

**పోడు భూములలో కందకాలను తీయడం నిలిపివేయాలి**
**చర్ల జేఏసీ డిమాండ్**
**పోడు భూములకు పట్టాలుమంజూరు చేయాలి**
**ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలి**

చర్ల : వాస్తవం



చర్ల మండలంలోని తిమ్మిరి గూడెం గ్రామంలో పారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలని ఆదివాసి జేఏసీ నాయకులు చర్ల తహసీల్దార్ కి శుక్రవారం సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆదివాసి గ్రామాలలో ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేసుకుని జీవిస్తున్న ఆది ఆదివాసీలపై కందకాలుతీస్తూ పంటలను ధ్వంసం చేస్తూ దర్జానికి పాల్పడటం సరైన విధానం కాదని 5వ ఏరియా షెడ్యూల్ అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ప్రతి ఆదివాసీలకు పరికరాలు దాక భూమి అర్హులని భూమి వారి హక్కు ఆదివాసిల ఐక్యంగా పోరాటాల ద్వారా మన భూమిని మనమే కాపాడుకోవాలని కానీ కావాలనే కందకాలు తీస్తూ భూమిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చర్ల మండల జేఏసీ చైర్మన్ కోరం సూర్యనారాయణ, మానవ హక్కుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్,ఇర్ప రాజు దొర,ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యకులు కె. అభి, సెక్రటరీ కాక నరసింహారావు,ఆదివాసి గ్రామల నాయకులు పాల్గొన్నారు

## వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం తర్వాత జాతరతో ఉసిక పోస్తే రాలనంత జనం

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వేణుగోపాల స్వామి వ్రత ఉత్సవం తర్వాత వివిధ మండలాల నుండి జాతరకు భారీగా తరలివచ్చిన ప్రజలు జాతరలో వివిధ వస్తువులు కొనుగోలు చేస్తూ జాయింట్ వీళ్ళు.వివిధ రకాల మిఠాయిలు ఆట బొమ్మలు పిల్లలతో నిండిపోయిన జాతర గ్రౌండ్. కెసిఆర్ పాటతో దేకలింగే దేకలింగే పాటతో ?నృత్యం చేసిన యువకులు చిరు వ్యాపారులు వివిధ వస్తువులు అమ్ముడుపోవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ తిరుగు ప్రయాణం చేస్తున్నారు జాతర బ్రహ్మాండంగా జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మా యొక్క వ్యాపారాలు మంచిగా నడిచాయని వ్యాపారస్తులు అన్నారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి పండుగ మేము వస్తామని మా యొక్క వ్యాపారాలు ఇలాగే కొనసాగాలని కోరుతున్నామని చిరు వ్యాపారులు అన్నారు. మూడు రోజులుగా జాతర మారుమవ్రుతున్నది ఏదేమైనాప్పటికీ దేవస్థాన కమిటీ వారికి జాగను దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి సమకూర్చినది. ఎవరికి ఇబ్బంది పెట్టకుండా అందరూ సంతోషం వ్యక్తం చేశారు.

# ఎఎల్ పి పిట్ కమిటీ నియామకం



వాస్తవం : రామగిరి

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సూచనల మేరకు అర్జీ త్రి ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఏఎల్ పి మైన్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నూతన పిట్ కమిటీ నియామకం చేపట్టారు. ఏఎల్పి గనిలో నూతనంగా టీబీజీకేఎస్ పిట్ కమిటీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య కమిటీ సభ్యులందరినీ గని మేనేజర్ పెంచలయ్య కు వెల్ఫేర్ ఆఫీసర్ మధు కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులతో కలిసి అధికారులతో మాట్లాడుతూ ఏ ఎల్ పి గనిలో ని కార్మికుల సమస్యల పరిష్కారానికి కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయడంలోనూ బాధ్యతాయుతంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వ్యవహరిస్తుందని హామీ ఇచ్చారు. అధికారుల దృష్టికి తీసుకువచ్చిన కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతూ నూతన కమిటీకి సహకరించాలని మేనేజర్ ను కోరారు. ఈ సందర్భంగా మేనేజర్ పెంచలయ్య పరస్పర సహకారం తప్పకుండా ఉంటుందని అందరం కలిసి కంపెనీ అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి కృషి చేద్దామని పేర్కొన్నారు. ఎఎల్ పి పిట్ సెక్రెటరీగా వివి గౌడ్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీలుగా పూసాల శేఖర్,గొర్రె క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్,షిఫ్ట్ ఇన్చార్జిలుగా జి.సతీష్,మేకల చిన్నయ్య, స్వరాజ్యం,సత్యనారాయణ సుమంత్,బ్రాంచ్ సెక్రటరీలుగా తిప్పారపు తేజ కుమార్,మాదా చంద్రయ్య,సందీప్ రెడ్డి,సెంట్రల్ కమిటీ మెంబర్స్ గట్టు శ్రీనివాస్,యశ్వంత్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు గద్దం మహేష్, తోట రవి,పెరిక రమేష్,ఎం సాగర్,శ్రీరారపు కుమార్, జాయింట్ సెక్రటరీలు సిహెచ్ సతీష్,ఉత్తేజ్ రాజేష్,పిట్ కమిటీ మెంబర్లు టి వెంకటేష్,రేండ్ల సందీప్,కే వెంకటేష్, పి సది,సోషల్ మీడియా మెంబర్స్ యు.రమేష్, వినయ్ సింగ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శ్రావణ్ కుమార్,సంతోష్,వినయ్ రెడ్డి, అబ్బయ్య,సాయి తరుణ్ ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి,సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు,బోయిన్పల్లి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎల్పి గనిలో మేనేజర్ గా పెంచలయ్య,సేఫ్టీ ఆఫీసర్గా కమలాకర్ లు పదోన్నతి పొందిన సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# వాస్తవం ఎఫెక్ట్

**విద్యార్థులకు తాగునీరు ఏర్పాటు చేసిన అధికారులు.**



వాస్తవం : అందోల్

త్రాగు నీటి కోసం విద్యార్థులు ఇక్కట్లు,ఎంగిలి ప్లేట్లతో ఊర్లోకి వచ్చిన విద్యార్థులు అనే వార్త నిన్న వాస్తవం పేపర్లో ప్రచురితం అయ్యింది. దీనికి స్పందించిన అధికారులు హుటాహుటిన పైప్ లైన్ల సాయంతో తాగు నీరు ఏర్పాటు చేశారు. పాడైపోయిన ట్యాంక్ నల్లాలు ఒక్కసారిగా రావడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

**ఫంక్షన్ హాల్ విందు భోజనాలలో**

## ప్లాస్టిక్ వస్తువులు నిషేధం

**హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్**



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘం కమిషనర్ టి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణం లోని ఫంక్షన్ హాల్ యజమానులకు,శుభకార్యాలు నిర్వహించే నిర్వాహకులకు పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ఫంక్షన్ హాల్ లో ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని,మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని,స్టీల్ వస్తువులను వాడకపోతే ఫంక్షన్ హాల్ నిర్వహలకు జరిమాన రూ. 10,000/- లేదా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016, మున్సిపల్ చట్టం 2019 పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం,పర్యావరణ అధికారి రవికుమార్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు క్యాసరామ్,లక్ష్మారెడ్డి,బి.రాజయ్య,దేవేందర్ రెడ్డి,బత్తిని మహేందర్,కనకయ్య,క్రిస్టయ్య,టి.ఎల్.ఎఫ్ ఆర్.పి సమత,జవాన్ లు సారయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

**భారతీయులందరినీ**

## ఏకతాటిపై తెచ్చినగీతం వందేమాతరం



వాస్తవం : అందోల్

స్వాతంత్ర ఉద్యమ సమయంలో భారతీయులందరినీ ఏకతాటిపై తెచ్చిన గీతం వందేమాతరమని ఆందోల్ తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు . వందేమాతర గీతం సందర్భంగా వారు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వందేమాతర గీతాన్ని ఆలపించారు. బకీం చంద్ర చటర్జీ రూపొందించిన గీతం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ కుమార్ మనోహర్ ప్రసాద్ జైన్ సంగం నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వందేమాతర గీతాలాపన

**వందేమాతర గీతం మన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ ఎస్ రవికుమార్.**

**చర్ల : వాస్తవం**

స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి నేటితో 150 ఏళ్లు. ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా చర్ల మండల కేంద్రంలోనిఅన్ని,ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో స్మారక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ ఎస్ రవి కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూఈ స్మారక కార్యక్రమం నవంబర్ 7, 2025 నుండి నవంబర్ 7, 2026 వరకు దేశవ్యాప్తంగా జరుగుతుందని వందేమాతరం అనేది కేవలం ఒక పదం కాదు,ఒక సంకల్పం కూడా అని అయన పేర్కొన్నారు.జాతీయ గీతం మన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు.సాధించలేని సంకల్పం ఏదీ లేదని ఆయన అన్నారు. వందేమాతరం అనేది సరస్వతి దేవికి చేసే ప్రార్థన. వందేమాతరం భవిష్యత్తుకు ధైర్యాన్ని కూడా ఇస్తుందని ఆయన అన్నారు."వందేమాతరం,ఈ పదాలు



ఒక మంత్రం,ఒక శక్తి, ఒక కల,ఒక సంకల్పం. వందేమాతరం,ఈ పదాలు భారతమాత పట్ల భక్తి, భారత మాత పట్ల ఆరాధన. వందేమాతరం,ఈ పదాలు మన ల్ని చరిత్రలోకి తీసుకెళ్తాయి, అవి మన వర్తమానాన్ని కొత్త ఆత్మవిశ్వాసంతో నింపుతాయి. సాధించలేని సంకల్పం లేదని, మనం భారతీయులు సాధించలేని లక్ష్యం లేదని మన భవిష్యత్తుకు కొత్త ధైర్యాన్ని ఇస్తాయి" అని అన్నారు. వందేమాతరం ఈ సామూహిక గానం అద్భుతమైన అనుభవం నిజంగా వ్యక్తీకరణకు మించినది. చాలా స్వరాలు, ఒక లయ, ఒక స్వరం, ఒక భావోద్వేగం, ఒక థ్రిల్, ఒక ప్రవాహం,అంత పొందిక,అంత అల.. ఈ శక్తి హృదయాన్ని ఉప్పొంగేలా చేస్తుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే రజిని కే చంద్రకళ విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రతిభ పాటీలలో రాణించిన జోగాపూర్ విద్యార్థి



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టి సాట్ తెలంగాణ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలో జోగాపూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బొల్లం శ్రీవిన్ తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా విజేత శ్రీ విన్ ను, గైడ్ టీచర్ అంజయ్య ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, ఉపాధ్యాయులు మహేష్, జావిద్,గోవర్ధన్ శ్రీనివాస్,పద్మ,నర్సయ్య అభినందించారు.

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో ప్రచారం చేసిన వర్షా యాదవ్

**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఉప ఎన్నికలో భాగంగా శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా షేక్ పెట్ డివిజన్లో నగర ప్రథమ పౌరురాలు గద్వాల్ విజయలక్ష్మి తో ప్రచారాన్ని నిర్వహించారు నవీన్ యాదవ్ శ్రీమతి వర్షా యాదవ. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పదకాల కరపత్రం పంచుతూ గడపగడపకు తిరుగుతూ జూబ్లీహిల్స్



నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే నవీన్ యాదవ్ గెలుపు ఎంతో ముఖ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి క్యాంపెయిన్ జాయింట్ కన్వీనర్ రమ్య రావు పాల్గొన్నారు. వారితోపాటు డివిజన్ సంబంధించిన ముఖ్య నాయకులు మహిళ నాయకురాళ్లు కార్యకర్తలు పాల్గొన్నారు

## వందేమాతరం గేయలాపన



**వాస్తవం : అడ్డగూడూరు :** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ... భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్నదని అన్నారు.

# మొంథా తుపాను బాధితులను ఆదుకోవాలి

**దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి**
**విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి**

**వాస్తవం : భీమదేవరపల్లి**

మండలంలో మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని వాటిలో ప్రధానంగా బీమదేవరపల్లి మండలంలో తీవ్ర ప్రాణనష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, రోడ్లు దెబ్బతిన్నాయని, జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి బాధితులందరికి నష్ట పరిహారం చెల్లించాలని, వరద ప్రభావంతో దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం బీమదేవరపల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావం కారణంగా అత్యంత భారీ వర్షాలు కురియడంతో హనుమకొండ జిల్లాలో మరియు బీమదేవరపల్లి మండలంలో తీవ్ర ప్రాణనష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, రోడ్లు దెబ్బతిన్నాయని, వరద ప్రభావంతో దేవాదుల ప్రాజెక్టు పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. కొత్తపల్లి వరద ప్రభావంతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా కాకుండా రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంట పొలాల్లో ఇసుక మేటలు తేలి రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం ఎకరాకు రూ. 10 వేల ప్రకటించిందని, ఆ పంట నష్టం ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, పశు సంపద నష్టపోయిన వారికి కూడా పరిహారం ఇవ్వాలని, ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టు తరగతిన పూర్తి చేసి పంటలకు సాగు నీరు అందించాలని, ఇలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కునేందుకు శాశ్వత పరిష్కారం కోసం నిధులను కేటాయించి, పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**దేశానికి కేరళ ఆదర్శం:**

పేదరిక నిర్మూలనలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఆదర్శమని చాడ వెంకట రెడ్డి అన్నారు. కమ్యూనిస్టు పాలన ఉంటే ఏమిటో కేరళ ప్రభుత్వం చూపించి, నిరూపించిందని, కేరళలో పేదరిక నిర్మూలనకు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం తీసుకున్న చర్యలు అమోఘమని, విద్య, వైద్య రంగంలోనే కాకుండా సుపరిపాలనలో కేరళ దేశంలో ముందంజలో ఉందని చాడ తెలిపారు.

**వందేళ్ల సిపిఐ జాతను జయప్రదం చేయండి:**

సిపిఐది వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో జరిగే రాష్ట్ర బస్ జాతను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి పిలుపునిచ్చారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి పోరాడిన చరిత్ర సిపిఐది అని, భారత దేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీ సీపీఐ అని, అధికారం ఉన్న లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని



కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని, సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో రాష్ట్ర బస్ జాత జరుగునని తెలిపారు. ఈ బస్సు జాత నవంబర్ 18 తేదీన బీమదేవరపల్లి మండలంలోని మాణిక్యపూర్ గ్రామానికి చేరుకొని అక్కడి నుండి హనుమకొండ జిల్లాలో బస్సు జాత ప్రారంభం అయి 19వ తేదీన పరకాలలో ముగించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వెళ్లనుందని తెలిపారు. ఈ బస్సు జాతను పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, ఎన్ ఎ స్టాలిన్,రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొగల రామ చంద్ర రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి అదరి రమేష్, నాయకులు చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంపై దృష్టి సారించి ముందుకు వెళ్లాలి

మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి
జిల్లా కలెక్టర్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు
ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించి, ముందుకు సాగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 29వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజనోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాను అవసరం మేరకు వాడాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల యువతీ యువకులు, కళాకారులు, వివిధ కళా బృందాలు పాల్గొన్నాయి. జానపద నృత్యాలు బృందం, జానపద గేయాలు జానపద గేయాలు బృందం, కథా రచన, పద్య రచన, కవిత్వం, చిత్రలేఖనం, వక్తృత్వం పోటీ నూతన ఆవిష్కరణలు, ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ వంటి పోటీలు నిర్వహించగా, దాదాపు 400 మంది యువతీ యువకులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వరి పొలంలో కొండచిలువ
# భయాందోళనలో రైతులు



శంకరపట్నం : వాస్తవం

శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో వరికోత సమయంలో పొలంలో కొండచిలువ కనిపించడంతో రైతులు భయాందోళనలకు గురయ్యారు. వరి కోత పనులు జరుగుతుండగా పొలంలో కొండచిలువ పై హార్వెస్టర్ టైర్లు ఎక్కడంతో మిషన్ ఆపరేటర్ భయాందోళనకు గురయ్యాడు. వెంటనే సమీపంలోని రైతులకు సమాచారం అందించగా, వారు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.కొండచిలువ చనిపోయినట్లు గుర్తించారు. ఇటీవలి కాలంలో పొలాల్లో పాములు,కొండచిలువలు తరచుగా కనిపించడం వల్ల రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## న్యూ బ్రిలియంట్ హైస్కూల్లో
# వందేమాతరం గీతాలాపన



వాస్తవం : రాజేంద్రనగర్

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని న్యూ బ్రిలియంట్ హైస్కూల్లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం జరిగింది. బ్రిలియంట్ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సంజీవ, ప్రిన్సిపాల్ గీతా సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గీతాలాపన కార్యక్రమంలో విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. 1875 వ సంవత్సరంలో బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిందని డాక్టర్ సంజీవ అన్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తితో, దేశ ప్రగతిలో అంకితభావంతో పాలు పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సురేష్, శ్రీనివాస్, కిరణ్, కుమారి, స్వర్ణ, పద్మ, శ్రావణి, ఇంద్రజ, శిల్ప, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం పునః ప్రతిష్టించాలి

పురపాలక కమిషనర్ కు వినతి పత్రం సిపిఐ జాతీయ నేత
మాజీ ఎమ్మెల్యే
చాడ వెంకటరెడ్డి,సిపిఐ నాయకులు

వాస్తవం : హుస్నాబాద్



హుస్నాబాద్ పురపాలక సంఘంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ నాయకులతో కలిసి అనభేరి ప్రభాకర్ రావు విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌కు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మహ్మదపూర్ గ్రామంలో నిజాం నవాబుల పాలనను ఎదిరించి రజాకార్ల రాక్షసుల నుండి ప్రజలకు విముక్తి కలిగించిన అసువులు బాసిన అమరజీవి అనభేరి ప్రభాకర్ రావు విగ్రహాన్ని 2012 సంవత్సరంలోఅప్పటి మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి నేతృత్వంలో,అప్పటి ఎమ్మెల్యే అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ప్రస్తుత హుస్నాబాద్ నుంచి ప్రాతినిధ్యం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అప్పుడు కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఉన్న సందర్భంగా అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి గుర్తు చేశారు.అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం గతంలో సిద్దిపేట రోడ్డులోగలఆర్టిసి బస్ డిపో క్రాస్ రోడ్డులో వెంటనే అనభేరిప్రభాకర్ రావు విగ్రహం తిరిగి పునః ప్రతిష్టించాలని పురపాలక సంఘం కమిషనర్ ను చాడ వెంకటరెడ్డి కోరారు.ఈకార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ,సిద్దిపేట సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి,హుస్నాబాద్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి,నియోజకవర్గ సిపిఐ నాయకులు బత్తుల బాబు ,అయిలేని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘ సమావేశం

సంతాపంతో పాటు నూతన కార్యవర్గం
ఏకగ్రీవంగా ఎంపిక

యాదాద్రి భువనగిరి: వాస్తవం



యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘం ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని మేరు సంఘ భవనంలో నిర్వహించిన సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన జిల్లా అధ్యక్షులు లికీర్తిశేషులు మాడిశెట్టి శ్రీనివాస్ లి చిత్రపటానికి పూలమాల వేసి, కొన్ని క్షణాలు మౌనం పాటిస్తూ కార్యవర్గ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన సంఘానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నేతలు హృదయపూర్వక నివాళులు అర్పించారు.తదుపరి నిర్వహించిన ఎన్నికల్లో, ఖాళీ అయిన జిల్లా అధ్యక్ష పదవికి ఇప్పటి వరకు ఉపాధ్యక్షుడిగా ఉన్న లికటారం భాస్కర్ లిలిను కార్యవర్గం ఏకగ్రీవంగా లిలిజిల్లా అధ్యక్షుడిగాలి ఎన్నుకుంది.దీని ఫలితంగా ఖాళీ అయిన లిజిల్లా ఉపాధ్యక్ష పదవికి కొత్త ఆంజనేయులులిను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా, సంఘానికి లిసలహాదారుడిగా మాడిశెట్టి శేఖర్‌లిను నియమిస్తూ కార్యవర్గం నిర్ణయం తీసుకుంది.ఈ కార్యక్రమంలో లిగౌరవాధ్యక్షులు బొడ్డ సత్యనారాయణ, లిలిజిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టూరు రాజ మల్లప్ప, లిలిజిల్లా కోశాధికారి కొత్త భాస్కర్, లిలిజిల్లా ఉపాధ్యక్షులు వెంపటి రమేష్ లి, లిజిల్లా కార్యదర్శి మేడిగ శ్రీనివాస్, లిలియువ కార్యవర్గ సభ్యులు మేడిగ రమేష్ లి, లిభువనగిరి పట్టణ అధ్యక్షులు కీర్తి సత్యనారాయణలి తదితరులు పాల్గొన్నారు.సంఘం ఐక్యతతో ముందుకు సాగాలని సమావేశం ముగిసింది.